విజయవాడ వార్త

# నృసింహుని బ్రహ్మోత్సవాలకు మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం

**మంగళగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మంగళగిరిలో ఫిబ్రవరి 22 నుంచి మార్చి 5 వరకు జరగనున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని విద్య, ఐటీ శాఖల మంత్రి



నారా లోకేష్ ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ నెల 22న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను ప్రారంభించాలని మంత్రిని కోరారు. ప్రమాణస్వీకారం తర్వాత ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మొదటిసారి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ను ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కోగంటి సునీల్ కుమార్ తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలు

**తిరువూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందు స్వరాజ్యాన్ని స్థాపించిన మరాఠా



యోధుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలు తిరువూరు మరాఠా అసోసియేషన్ అధ్వర్యంలో స్థానిక ఆర్య వైశ్య సంఘం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి హారతి ఇచ్చి మరాఠా సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేసి జయంతి నివాళులు అర్పించిన మరాఠా యువత,మహిళలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందు ధార్మిక సంఘం ప్రతినిదులు దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,నాళ్ళ సురేష్‌లు మాట్లాడుతూ స్వతంత్ర హిందు సామ్రాజ్యం కోసం వీరోచిత పోరాటం చేసి సాధించిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆ దేశ భక్తుడిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ధర్మం కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరాఠా అసోసియేషన్ నిర్వాహకులు దాదా సాహెబ్ పవార్, రాజ్ కుమార్ పవార్, సంతోష్ తోరత్, సంతోష్ షిండే, సంతోష్ గాడ్గే, మరాఠా మహిళ మణులు పాల్గొన్నారు.

## ప్రాంభమైన రంజాన్ నెల ఉపవాసాలు (రోజా)

**ఎ కొండూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఇస్లాం హిజరీ క్యాలెండర్ ప్రకారం పవిత్ర రంజాన్ నెలవంక బుధవారం రాత్రి దర్శనమివ్వడంతో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ముస్లీం సోదర సోదరీమణులు యువతీ యువకులు ఆనందపడ్డారు. ఈ నెల 18న దర్శనమివ్వడంతో అదే రాత్రి ఖురాన్ హాఫిజ్ పండితుల ఆద్వర్యంలో తరావీ నమాజను ప్రారంభించారు. ఈ తరావీ నామజ్ తిరిగి షవ్వాల్ నెలవంక కనపడే రోజు నెలరోజులు అనంతరం ముగిస్తారు. ఈ రంజాన్ నెలలో ఆయా మండలాల్లోని గ్రామాల్లోని ధనిక ముస్లీంలు పేద ముస్లీంలకు దాన ధర్మాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తూ పేదలు కూడా ధనికులతో సమానం అనే రీతిలో దాన ధర్మాలు చేస్తూ పేదల జీవితాల్లో ఉన్న ఆత్మన్యూనత భావాన్ని తొలగించడానికి కృషి చేస్తారు. ఈ రంజాన్ నెలరోజులు ముస్లీం సోదరులు సోదరీమణులు 7 సంవత్సరాలు దాటిన పిల్లలతో సహా గురువారం తెల్లవారుజాము నుండి సహారి విందు చేసి ఉపావాస వ్రతాన్ని చేపట్టారు. గురువారం సాయంత్రం మొదటిరోజు ఉపవాస



దీక్షను విరమించారు. ఈ నెలరోజులు ఉపవాస దీక్షాపరులు ఎంతో నియమ నిష్టలతో తెల్లవారుజామున సహరి భుజించి 14 గంటలపాటు మంచినీరు కూడా ముట్టకుండా నోటిలో వచ్చే లాలాజలాన్ని ఉమ్మిసైతం మింగకుండా కఠోర నియమంతో ఉపవాస దీక్షలు ముగిస్తారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు హిందూ క్రైస్తవ సోదరులు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. రంగులతో రంగురంగుల విద్యుద్దీపాలతో మస్జీద్‌లను శోభాయమానంగా అలంకరించారు.

## తాడిగడపలో ఈనెల 21వ తేదీ జాబ్‌మేళా

**పెనమలూరు ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 9గంటలకు పెనమలూరు మండలం తాడిగడప 100అడుగుల రోడ్ నందు గల శ్రీకృష్ణవేణి డిగ్రీ కళాశాల నందు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో కియా ఇండియా,ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్,యాక్సిస్‌బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్,హెటూరోల్యాబ్స్,టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్,డామినీర్ ఇంటీరియర్స్, ఆస్ట్రాజెన్ ఇండియా లిమిటెడ్,భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,బిగ్. సి.మొబైల్స్, బజాజ్ క్యాపిటల్,సంతోష్ ఆటోమోటార్స్, జస్ట్‌డయల్ లిమిటెడ్,ఎబిసి పాండా సొల్యూషన్స్ వంటి 16కు పైగా కంపెనీలు పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్,ఇంటర్,ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ,బి.టెక్,పిజి పూర్తి చేసిన 18నుండి 35సంవత్సరాల లోపు యువత అర్హులని తెలిపారు. ఉద్యోగం పొందగోరువారు 21న నిర్వహించబోయే జాబ్‌మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వూలు నిర్వహించి ఉద్యోగా లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి మరియు అర్హతలు కలిగిన అభ్యర్థులు 7981368429, 8885159008, 9676708041నంబర్లను సంప్రదించి ఆన్‌లైన్ రిజిస్టర్ అయిన తరువాత జాబ్‌మేళాకు రెజ్యూమ్,బయోడేటా ఫారం,ఆథార్ లింకు అయిన ఫోన్‌నెంబరు,పాన్‌కార్డు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్‌ల జిరాక్స్ కాపీలతో రావాలని సూచించారు.

## పశు వికాస్ డే ద్వారా సర్వోత్తం సేవలో ముందంజలో ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్

**విజయవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్, పశువుల సంక్షేమం, గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం పశు వికాస్ దినోత్సవం (పీవీడి) 8వ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. పశు, పరివార్ ఔర్ ప్రగతిఖి అనే ఇతివృత్తంతో 2014లో ప్రారంభించిన ఈ కార్యక్రమం, పశువుల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, స్థిరమైన పురోగతిని బలోపేతం చేయడం ఉచిత పశువైద్య సేవలు, నిపుణుల



మార్గదర్శకత్వాన్ని అందించడం ద్వారా పశువుల యజమానుల కీలకమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చే ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో, పశు వికాస్ దినోత్సవం 47 ప్రదేశాలలో 8,350కి పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించి, 2,300కి పైగా గృహాలకు ప్రయోజనం చేకూర్చిందని, ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ రవి నారాయణన్ పేర్కొన్నారు.

## కృతి సనన్, అభిషేక్ శర్మలతో కోల్గేట్ ప్రచారం

**విజయవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** తన కోల్గేట్ విజిబుల్ వైట్ పర్పుల్ కోసం బాలీవుడ్ నటి కృతి సనన్, క్రికెటర్ అభిషేక్ శర్మ లు ప్రచారం నిర్వహించారు. సందడి చేశారని కోల్గేట్ పామోలివ్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. ఈ సరికొత్త క్యాంపెయిన్ ద్వారా దంతాలపై ఉండే పసుపు రంగును పోగొట్టి, పళ్లు తెల్లగా మెరిసేలా చేస్తుందన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక రథం సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించి మొదటగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకరం నిర్వహించి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఛత్రపతి శివాజీ మహారాజు ఆ రోజుల్లో మొగలాయిలు పైన మరియు బ్రిటిష్ వారి పైన ఈ దేశద్రోహులు పైన అతి చిన్న వయసులోనే ఆయన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా హిందూ కాషాయ జెండా కోసం హిందువుల యొక్క ఐక్యత కోసం పోరాడినటువంటి మహనీయుడని ఈ సందర్భంగా ఆయనను కొనియాడడం జరిగింది. ఈ



కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య. పోరుగంటి నరసింహరావు. బండారు కేదార్నాథ్ శర్మ అమ్మినేని జ్వాల ప్రసాద్. బాదర్ల ఆంజనేయులు పులిపాటి లక్ష్మణరావు తులసి కృష్ణ ఎర్ర గొర్ల లక్ష్మణ్. దీవి రామాచారి. చిరుమామిళ్ల శ్రీనివాసరావు రమణ మహంకాళి కోటి వెంకన్న. సూరి రాంబాబు రజియా భైగం. కుమారి షేక్ సైదా సుభాని. అక్కి స్వామి ఇరుకుల్ల రాజు. వెంకటనారాయణ. బాణాల సత్యనారాయణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితునికి పదేళ్ళ జైలు శిక్ష

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మైనరు బాలికను ప్రేమించానని నమ్మించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లుగా కొత్తపేట పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితుడైన వించిపేటకు చెందిన పెద్ది శుభాకర్ అలియాస్ సుబ్బుపై నేరం రుజువుకావడంతో అతనికి పదేళ్ళ జైలు శిక్షతో పాటు రూ.1000లు జరిమానాను విధిస్తూ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించే ఫిర్యాది కుమార్తె (15)ను ప్రేమించాను,వివాహం చేసుకుంటానిని మాయమాటలు చెప్పిన నిందితుడు పెద్ది శుభాకర్ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిపై బాలిక తల్లి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా,ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు. ప్రాసిక్యూషన తరపున గద్దం రాజేశ్వరరావు,సిఎంఎస్ ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు,కొత్తపేట సిఐ చిన్న కొడలరావు,సిఎంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో మొత్తం 10 మంది సాక్షులను విచారించగా నేరం రుజువుకావడంతో పై విధంగా జైలు శిక్ష,జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## గుండెపోటుతో ఉద్యోగి మృతి

**గంపలగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** గంపలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న సీహెచ్ కమల విష్ణు గురువారం గుండెపోటుతో మరణించారు. గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాదు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విష్ణు తిరువూరు ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల తిరువూరు, గంపలగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సీ హెచ్ రవి బాబు, పీ సరస్వతి, కార్యాలయ



సిబ్బంది, ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు మాతంగి ప్రకాష్ బాబు, దద్దనాల రాంబాబు, కోశాధికారి రాఘవ, జిల్లా నాయకులు ఎం గోపాలకృష్ణ, సహాయ కార్యదర్శి ఎం నాగమణి, బ్రహ్మం పలువురు ఉద్యోగులు ప్రగాఢసానుభూతి తెలిపారు.

## మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేరు తొలగింపు..!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఉన్న ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి పేరు తొలగించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. సివిల్ అండ్ మెకానికల్ బిల్డింగ్‌కు ఉన్న ఆయన పేరును గురువారం వర్సిటీ సిబ్బంది తొలగించారు. బుధవారం టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఇచ్చిన డిమాండ్ మేరకు వైఎస్.రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించారు. 2009లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నారు. అనుకోని ప్రమాదంలో ఆయన మృతిచెందారు. ఆసమయంలో వీసిగా ఉన్న ఆచార్య హరగోపాల్ రెడ్డి పాలకమండలి సమావేశంలో, అకడమిక్ సెనేట్‌లో నిర్ణయం తీసుకుని వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అవకాశం ఇవ్వడం, భవనాలకు శంకస్థాపన చేయడం జరిగింది. దీని దృష్ట్యా ఆయనను గౌరవించి వర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలకు ఆయన పేరు ఏర్పాటు చేశారు. అలాగే ఆయన విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆతరువాత జరిగిన పరిణామాల దృష్ట్యా ఆయన విగ్రహం ఏర్పాటు చేయలేకపోయారు. 2019లో అధికారులు 2009లో పాలకమండలి తీసుకున్న నిర్ణయాలను అమలుచేశారు. ఇది కేవలం రాజకీయ లబ్ది అనే ప్రచారం చేయడంతో వైఎస్ విగ్రహాన్ని తొలగించారు.

# రైతులు,ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో సమష్టిగా భాగస్వాములవుదాం**
**రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థ ఛైర్మన్ శావల దేవదత్**

**విజయవాడ, ఫిబ్రవరి 18(ప్రభాతవార్త) :** ఈ నెల 21వ తేదీన ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీస్థాయి సేంద్రియ మేళాకు రైతులు, ప్రకృతి వ్యవసాయ ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావాలని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థ ఛైర్మన్ శావల దేవదత్ పిలుపునిచ్చారు. శనివారం ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో ప్రభుత్వం



ఆధ్వర్యంలో సేంద్రియ మేళా నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు చేస్తున్న ఏర్పాట్లను గురువారం ఆయన జిల్లా అధికారులు, స్థానిక ప్ జాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ సాగుకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రకృతిసాగులో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు, ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో ప్రతిఒక్కరం భాగస్వాములమవుదామన్నారు. చిన్నసన్నకారు రైతులకు ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించి, సుస్థిర ఆదాయం వచ్చేలా చేయి పట్టి నడిపించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ మేళా సరికొత్త మైలురాయని పేర్కొన్నారు.

సేంద్రియ సాగుకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, అధిక దిగుబడులు సాధించేందుకు మెళకువలు, ఇలా వివిధ అంశాలపై ఈ మేళాలో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. రైతులు తాము పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభించేందుకు ఉన్న వేదికలు, మార్కెటింగ్ లింకేజీలపై అవగాహన కల్పించేందుకు అందరికీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు ఈ నెల 22న ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సేంద్రియ సాగును వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ లక్ష్మీశ మంచి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థ ఛైర్మన్ శావల దేవదత్ అన్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

ఎ.కొండూరులోని జిల్లాస్థాయి సేంద్రియ మేళా ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్ ర్ ఎస్.ఇలక్కియ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జెసి తెలిపారు. ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులు, భాగస్వామ్య పక్షాలతో మేళా ప్రాంగణంలో సమావేశమయ్యారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, స్టాళ్ల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన తదితరాలకు చేస్తున్న ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాలను కూడా ప్ దర్శించనున్నట్లు తెలిపారు. ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో కూడా ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లాపరిషత్ హైస్కూల్ వార్షికోత్సవ సంబరాలు

**కంచికచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంచికచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వార్షికోత్సవాన్ని గురువారం హైస్కూల్ ప్రధాపోధ్యాయులు పి సుబ్బారెడ్డి నేతృత్వంలో




ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు పి.సుబ్బారెడ్డి పాఠశాల వార్షిక ప్రోగ్రెస్‌ను చదివి వినిపించడం జరిగింది. ప్రస్తుతం ఉన్నటువంటి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను కేంద్ర ప్రభుత్వం ప్లస్ హైస్కూల్‌గా మార్చడం జరిగింది. తద్వారా ఇంకా మెరుగైన వసతులను స్కూల్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యాపరంగా అన్ని రంగాలలో ప్రైవేటు పాఠశాలలను సైతం దాటుకొని మా హైస్కెల్ ముందుకు వెళుతుందని తల్లిదండ్రులు గమనించి విద్యార్థుల యొక్క మెరుగైన జీవితం కోసం తమ పిల్లలను ప్రభుత్వ హైస్కూల్లో చేర్పించాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విలువలు కలిగినటువంటి భారతీయ సమాజ నిర్మాణంగా పాల్గొనాలని తెలిపారు. కృషి , పట్టుదల, క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలని కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రానున్న పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల సత్తాను చాటాలని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు నడుస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయులు మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వసతులను మరియు పథకాలను విద్యార్థులు ఉపయోగించుకొని తమ భవిష్యత్తుకి చక్కటి బాటను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు మరియు ఆటల పోటీలలో రాణించిన విద్యార్థులకు బహుతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గురుస్వామి ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ నుండి వైవిధ్యభరిత టెక్నాలజీ ఫండ్

**విజయవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** తమ ఎల్ఐసి ఎంఎఫ్ టెక్నాలజీ ఫండ్‌ను తీసుకువచ్చినట్లు ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్.కె. ఝా వెల్లడించారు. కరణ్ దోషి, జైప్రకాష్ తోష్నివాల్ సంయుక్తంగా నిర్వహించే ఈ ఫండ్ ఈ నెల 20నుండి మార్చి 6వరకు వుంటుందన్నారు. విస్తరిస్తున్న సాంకేతిక రంగంలో సెమీకండక్టర్ అనుసంధానిత కంపెనీలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, తదితర విస్తృత శ్రేణి టెక్నాలజీ ఆధారిత రంగాలలో మూలధనాన్ని కేటాయిస్తామన్నారు.

## పేకాట శిబిరం పై పోలీసులు దాడి

**కంచికచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని మొగులూరు గ్రామ శివారు గురువారం సుబాబుల్ తోటప్రక్కన పేకట ఆడుతున్నారనే సమాచారంతో కంచికచర్ల ఎస్ఐ 2 నాని నరేంద్ర తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 6,150 రూపాయలు నగదు, 8 బైక్ లను స్వాధీన పరుచుకొని కంచికచర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు.

## సహకార సంఘాల సిబ్బంది నిరవధిక సమ్మె

**తిరువూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు పట్టణంలో స్థానిక కేడీసీసీ బ్యాంక్ కార్యాలయం ఎదుట తిరువూరు నియోజకవర్గ పరిధిలోని తిరువూరు, గంపలగూడెం, ఎ కొండూరు



మరియు విసన్నపేట మండలాల సహకార సంఘాల సిబ్బంది అందరూ ధర్నా మరియు నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం 4వ రోజు పాల్గొన్నారు. జీవో నెం 36 అమలు చేయాలని, 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 2019 నుంచి సహకారం సంఘంలో చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. గ్రాట్యూటీ చట్ట ప్రకారం చెల్లించాలని సహకార సంఘాల ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 60 నుండి 62కు పెంచాలని గత 70 రోజుల నుంచి దశల వారీగా ఆందోళనలు మరియు సమ్మె చేస్తున్నామని డిమాండ్స్ అన్ని సాధించే వరకు పోరాడతమని ఈ విధంగానే ఈ సమస్యను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ త్వరలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా పునుకొంటామని ఎపిపిఎసిఎస్ జెఏసి నాయకులు బొల్లినేని రఘురామ్ తెలిపినారు.

**దావా నోటీసు**

అండర్ ఆర్డరు 38 రూల్సు 5 ఆఫ్ సి.పి.సి

**కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివజన్) వారి కోర్టులో**

ఐ.ఎ.నెం.435/2024

ఓ.ఎస్.నెం.152/2024

కనమర్లపూడి లక్ష్మి ... పిటీషనరు/పిటీషనర్

వర్సెస్

గుంపెళ్ల చంద్రశేఖర్ ... రెస్పాండెంట్/రెస్పాండెంట్

టు
ప్రతివాది:
గుంపెళ్ల చంద్రశేఖర్,
తండ్రి నరసయ్య, హిందువు,
వయస్సు 53 సం:లు, వ్యాపారం,
డోర్ నెం.29-7-18, విష్ణువర్ధన్‌రావు వీధి,
సింగరి ఇ.ఎన్.టి. హాస్పిటల్ దగ్గర,
విజయవాడటౌన్, ఎన్.టి.ఆర్. జిల్లా

పై నెంబరు పిటీషన్‌లో క్రింద చూపబడిన షెడ్యూలు ఆస్తిపై ఆల్‌జప్తు కోరి పిటీషనర్ మీపైన పిటీషన్ దాఖలు చేసియున్నారు. గనుకమీరు ఆక్షేపణలున్నచో తేదీ: 02-04-2026న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగాగాని, ప్లీడరు ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనేది లేనిచో మీ పరోక్షం నందు విమర్శ చేసి వాఖ్యమును తీర్మానించబడునని తెలుకొనేది.

షెడ్యూలు

ఎన్.టి.ఆర్ జిల్లా, గుణదల రి.డి. విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, సూర్యారావుపేట, విష్ణువర్ధన్‌రావు వీధి, పాత వార్డు నెం.25, కొత్త వార్డు నెంబరు 22, రెవిన్యూ వార్డు నెం.11, ఫ్లాట్ నెం.4, ఎన్.టి.సి. నెం.781/ఎ3, పాత అసెస్‌మెంట్ నెం.22096, కొత్త అసెస్‌మెంట్ నెం.186799, డోర్‌నెం.29-7-18 ఇంటికి హద్దులు.
తూర్పు: మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు
దక్షిణం: జాయింట్ గోడ
పడమర: మల్లెల కనకలక్ష్మి ఇంటి గోడ
ఉత్తరం: మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు
ఈ హద్దులలోని 100 చదరపు గజములు లేక 83.613 చదరపు మీటర్లు, రెసిడెన్షియల్ ఏరియా 505 చదరపు అడుగులు, ప్లింత్ గ్రౌండ్ ఫ్లోర్, 500 చదరపు అడుగులు, ప్లింత్‌ఏరియా ఆఫ్ ఫస్ట్ ఫ్లోరన, మరియు 200 చదరపు అడుగులు ప్లింత్ ఏరియా సెకండ్ ఫ్లోర్, మొత్తం 1200 ఆఫ్ ప్లింత్ ఏరియా ఆఫ్ ఆర్.సి.సి. బిల్డింగ్ విత్ ఆల్ ఈజిమెంటరీ హక్కులున్నూ...

వాయిదా తేదీ: 02-04-2026
(By order of the Court)

ఇట్లు
**అబ్దుల్ ఫయాజ్.డి.,**
**వాది తరపు న్యాయవాది,**
**కనిగిరి, మార్కాపురం జిల్లా**

కనిగిరి,
తేది:

## మంత్రి ఫరూక్‌కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే 'చదలవాడ'

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం రాష్ట్ర మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నరసరావుపేట మండలం ములకలూరు గ్రామం వద్ద గతంలో ఏర్పాటు



చేసిన ముస్లిం మైనారిటీ బాలికల వసతి గృహాన్ని, ఐఐటీ కళాశాలను కొనసాగించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే వసతి గృహానికి కళాశాలకు అవసరమైన ఉపాధ్యాయులను, సిబ్బందిని కేటాయించి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ద్వారా తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో మైనార్టీ సోదరులు అత్యధికంగా ఉన్నారని, వారి కుటుంబాలు ఎక్కువ శాతం మంది చేతివృత్తలలో ఉన్నారని తెలిపారు. వారి పిల్లలు విద్యా పరంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ విజయానికి మైనార్టీల మద్దతు ఎంతో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన సమస్యల పట్ల తమ భేటీలో మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు.

## మెప్మా కుంభకోణంలో కేసుల నమోదు
### వివరాలు తెలిపిన వన్ టౌన్ సీఐ ఫిరోజ్

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :: పల్నాడు జిల్లా మెప్మాలో జరిగిన కుంభకోణాలపై కేసులు నమోదు చేసినట్లు వన్ టౌన్ సి.ఐ షేక్ ఫిరోజ్ తెలిపారు. డ్వాక్రా గ్రూప్స్ ద్వారా తీసుకున్న లోన్స్ లో అవకతవకలు జరిగాయన్నారు. దీనిలో ఆయా గ్రూపులకు సంబంధించి కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి బాధ్యులైన మెప్మాలో విధులు నిర్వహిస్తున్న 8 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్ లే కారణమని తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు షేక్. అఖిల ఈ మేరకు పూర్తి వివరాలతో రిపోర్ట్ ఇవ్వడం



జరిగిందన్నారు. నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆ వివరాలతో ఫిర్యాదు చేసినట్లు వన్ టౌన్ సీఐ ఫిరోజ్ గురువారం తెలిపారు. ఈ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ 81 నకిలీ గ్రూపులు సృష్టించి 3 బ్యాంకులలో డ్వాక్రా రుణాల క్రింద రూ. 9.59 కోట్ల మేరా అక్రమంగా తీసుకొని బ్యాంకులను మోసం చేశారని రిపోర్ట్ చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కేసుపై దర్యాప్తు చేపట్టామని, దోషులు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## 'రంగస్థలి' ఆహ్వాన నాటక పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ::నరసరావుపేటలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ అయిన "నరసరావుపేట రంగస్థలి" ఆధ్వర్యంలో నిర్వహించనున్న 46వ వార్షికోత్సవం బ్రోచర్ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం ఆవిష్కరించారు. వారు 25వ జాతీయ స్థాయి ఆహ్వాన తెలుగు నాటిక పోటీలుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే డా. చదలవాడ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాకారులను, కళలను ప్రోత్సహించేందుకు రంగస్థలం చేస్తున్న కృషిని అభినందించారు. తమ వంతు సహాయ, సహకారాలను



అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్యవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం మరియు సర్వసభ్య సమావేశాను నరసరావుపేట రెడ్‌క్రాస్ హాల్లో నిర్వహించారు. రాబోయే వార్షికోత్సవం మరియు జాతీయ స్థాయి నాటిక పోటీలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని కార్యవర్గ సభ్యులు తెలిపారు. సాంస్కృతికాభిమానులు, నాటక రంగానికి చెందిన కళాకారులు, సభ్యులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రంగస్థలి ఫైనాన్స్ కమిటీ అధ్యక్షులు కవులవారు విజయకుమార్, గౌరవాధ్యక్షులు కిలారి వెంకటరావు, అధ్యక్ష,కార్యదర్శులు షేక్ నుబాని,నల్లపాటి బోసు కోశాధికారి సూరిబాబు, సభ్యులు పుల్లారావు, షేక్ బాజీ, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొందిన ఏ.ఎం.రెడ్డి విద్యార్థులు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : పెట్లూరివారి పాలెం గ్రామంలోని ఏ.ఎం.రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో గురువారం విప్రో కావాసాకి మరియా స్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా సంస్థలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఇంటర్వ్యూలలో 91 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస



రెడ్డి తెలిపారు. విప్రో కావాసాకి సంస్థ డిప్లమా విద్యార్థుల కోసం సంస్థ సీనియర్ హెచ్.ఆర్. మేనేజర్ వెంకటేష్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో 24 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అలాగే, స్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా సంస్థ సీనియర్ హెచ్.ఆర్. మేనేజర్ కార్తిక్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో వివిధ విభాగాల నుంచి 67 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శాంతి శ్రీనివాసరెడ్డి, ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. మల్లికార్జున, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ కె. కృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎ. పావని, విభాగాధిపతులు మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు అభినందించారు.

## ఎన్ఈసీ విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

రొంపిచర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :: నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల (ఎన్ఈసీ) మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల విజ్ఞాన యాత్రలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా గురువారం విజయవాడకు సమీపంలో ఉన్న సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ (సిపెట్) ను సందర్శించారు. మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బి. వెంకట శివ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీల్ మాట్లాడారు. ఈ సిపెట్ అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అని



తెలిపారు. ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ రంగంలో తగు శిక్షణను ఇచ్చి, విద్యార్థులులను నిపుణులనుగా తయారు చేస్తున్నదని తెలిపారు. ఈ సంస్థ అధునాతన టెక్నాలజీస్, మెషినరీని వాడుతుందని అన్నారు. విద్యార్థులు ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ టెస్టింగ్, క్వాలిటీ కంట్రోల్, ఇన్స్పెక్షన్, డిజైన్, టూల్ రూమ్, తదితర డిపార్ట్మెంట్స్ ని సందర్శించి వివిధ రకాల ప్లాస్టిక్స్ వస్తువులు, వాటి ప్రాసెసింగ్ విధానాల గురించి తెలుసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన విహార యాత్రల సమన్వయకర్త డాక్టర్ పి సురేష్ బాబు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు

నకరికల్లు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :: జాతీయ స్థాయి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన క్యాంపస్ ఎంపికల్లో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు



గురువారం వివరాలు తెలిపారు. క్రమశిక్షణతో చదువు తో పాటు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ అందించడం వలన ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ యోగేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఆర్.కె. సతీష్ బాబు, టిపిఓ బాల కోటేశ్వరరావు ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు

# పల్నాడు జిల్లా వార్త



## సిఎం జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు:
### అధికారులకు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలు

నరసరావుపేట, వినుకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ::రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గురువారం వినుకొండ లో మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సన్నాహక



సమావేశం నిర్వహించారుఈనెల 21 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఉన్నందున అధికారులు సన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అందుకు సంబంధించి ఆయా జిల్లా అధికారులు నివేదికలను తయారుచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. సభా వేదిక ప్రాంగణం, హెలిపాడ్, లను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పర్యటించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి నిరాకరణ
### -జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి నీలవతి దేవి

నరసరావుపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ::ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ముఖ్యమైనవని వారి భవిష్యత్తును నిర్ణయించే ఈ పరీక్షలు ఈనెల 23 న ప్రారంభమై మార్చి 24 వ తేదీ వరకు కొనసాగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిణి ఎం. నీలావతి దేవి అన్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు, అధికారుల నియామకం, నిబంధనలు



తదితర అంశాలను వివరించారు. ఇప్పటికే విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ చేశామని ఇంకా ఎవరైనా విద్యార్థులు హాల్ టిక్కెట్ తీసుకోకపోతే వెంటనే తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు పల్నాడు జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాది 16594 మంది, ద్వితీయ ఏడాది 15628 మంది, ఒకేషనల్ కోర్సులకు సంబందించి మొదటి ఏడాది 1146 మంది, ద్వితీయ ఏడాది 1008 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రం లోకి అనుమతి ఉండదని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తితే విద్యార్థులు కంట్రోల్ రూమ్ నెం: 08647 223355 నందు సంప్రదించవచ్చని అన్నారు. పరీక్ష సామాగ్రి సెంటర్ కు పంపడం జరిగిందని ప్రశ్న పత్రాలు సెంటర్ల పరిధిలోని 16 పోలీస్ స్టేషన్ లకు చేర్చడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2 ఫ్లైయింగ్ స్క్వాడ్, 2 సిట్టింగ్ లతో పాటు పోలీసు, రెవిన్యూ బృందాలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తయిందని అన్ని పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల విధుల్లో ఉన్న అధికారులు, విద్యార్థులు చరవాణి వినియోగం నిషేధించామని అధికారులు, విద్యార్థులు చరవాణితో కనిపిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల తనిఖీ కోసం ప్రత్యేక బృందాలను నియమించామని ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని జిల్లా స్థాయి అధికారులు వీటిని పర్యవేక్షి స్తుంటారన్నారు. ఎక్కడ చిన్న ఇబ్బంది కలిగినా తక్షణ చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ నుండి అనుమతులు లభించాయని ఆమె వివరించారు.

## సంగం డెయిరీ బీమా నగదు అందజేత

నూజెండ్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: మండలంలోని ములకలూరు సంగం డెయిరీలో పాలు పోస్తున్న లబ్ధిదారురాలు మరణించడంతో కుటుంబ సభ్యులకు సంగం డెయిరీ భీమా రూ. 60 వేలు వినుకొండ సంఘం డైరీ మేనేజర్ మక్కెన జానకి రామారావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ డైరీలో పాలు పోస్తున్న లబ్ధిదారులందరూ భీమా పథకంలో చేరాలన్నారు. సంఘం డైరీ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని



తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంచర్ల వెంకటస్వామి, సూపర్‌వైజర్ ఘంటా కిరణ్, కంచర్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ సమేత సత్యనారాయణస్వామి నూతన దేవాలయ ప్రతిష్ఠాపన



వినుకొండ, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: పట్టణంలోని దక్షిణం బజారులో నూతనంగా నిర్మించిన శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.

వేదాంతం కోదండ రామాచార్యులు వేద పండితులచే విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, వాస్తుపూజ, వాస్తుపర్యాజ్ఞకర, అగ్నివందనం, పంచాగ్ని ప్రణయాన, పంచగవ్య, క్షీరఆదివాస, పూర్వక హోమములు, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలను జొన్నలగడ్డ పాండురంగారావు వెంకటచంద్రరమాదేవి దంపతులచే అత్యంత వైభవపేత్తంగా నిర్వహించారు. వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి గౌరవాధ్యక్షులు తాత వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి, నగేష్ బాబు, కోశాధికారులు పెండ్యాల సురేష్, కొల్లిపర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి: చీఫ్‌విప్ జీ.వీ
### ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

వినుకొండ, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం వినుకొండలో మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో



అధికారులు సన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్ని కార్యాలయాలు, పరిసర ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉండేల చర్యలు తీసుకోవాలన్నారు. చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు, ఎస్పీ కృష్ణారావులతో కలసి సభా వేదిక ప్రాంగణం, హెలీప్యాడ్‌లను జిల్లా కలెక్టర్ పర్యటించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని చీఫ్‌విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్ర: పిసిసి చీఫ్ షర్మిల

శావల్యాపురం, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: పేదల జీవితాల్లో ఎన్నో మార్పులు తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ప్రధాని నరేంద్రమోదీ తీరని అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల విమర్శించారు. గురువారం మండలంలోని వేల్పూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని చంపుతుంటే జగన్



నోరువిప్పకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకం వచ్చాక గ్రామాల్లో కరువు, కాటకాలు, వలసలు, ఆకలిచావులు తప్పాయని అన్నారు. పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారని, కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారన్నారు. వీబీజీరామ్‌జీ పథకం తెచ్చి రాష్ట్రాల నెత్తిన 40 శాతం భారం మోపారన్నారు. రాష్ట్రం ఇప్పటికే 11 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని ఏటా ప్రభుత్వం నడవాలి అంటే లక్ష కోట్ల అప్పులు తేవాల్సి ఉండగా జరుగుతున్న అన్యాయంపై మోదీ నిర్ణయాలపై బాబు, జగన్, పవన్ నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలి అంటే మళ్లీ కాంగ్రెస్ అధికారంలో రావాలి అని షర్మిల రచ్చబండలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి, వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులు, యోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు యూనిఫాం పంపిణీ

వినుకొండ, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్‌లు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శివరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో



పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు లీలావతి దంపతులు అందిస్తున్న సేవలు ఈ ప్రాంత ప్రజలు మరువలేనివన్నారు. 180 మంది కార్మికులకు యూనిఫాంలను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ ఫణి కుమార్, పొలిటికల్ మేనేజర్ దిలీప్, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి షకీలా, రోశయ్య, టిడిపి నాయకులు పివి సురేష్ బాబు, నంది నరసింహారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు.. జూట్ ముద్దు : అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :: రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్ పై పూర్తిగా నిషేధము అమలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ప్లేట్లు అమ్మే వ్యాపారులపై కేసులు నమోదు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. అహ్మదాబాద్ వంటి ప్రాంతాలలో పెద్ద ఎత్తున



ప్లాస్టిక్ పేపర్లు, గ్లాసులు తయారవుతున్నాయని , అక్కడ తయారు చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మూడో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. నియోజకవర్గంలో తమతో పాటు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనుల్లో పూర్తిగా నిండిపోతున్నాయని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కనపడుతున్నాయని పేర్కొన్నారు. నరసరావుపేట పురపాలక సంఘ డంపింగ్ యార్డ్ లో వ్యర్థాలను రీసైక్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి పద్ధతులు అమలు ద్వారా పెద్ద ఎత్తున డంపింగ్ యార్డ్ లో ఉండే వ్యర్థాలు కనిపించడం లేదని, కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలుపై స్పీకర్ రఘురామకృష్ణరాజు నియోజకవర్గంలో చేస్తున్న కృషిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడా అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై పక్కా ప్రణాళికలతో పూర్తిగా నిషేధం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ' కృషితోనే తిరుణాళ్ళలో రికార్డు ఆదాయం : టిడిపి నేతలు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద నిర్వహించిన త్రికోటేశ్వర జాతరలో త్రికోటేశ్వరుని ఆలయానికి ఆర్టీసీ డిపార్ట్మెంట్ కు రికార్డు స్థాయి ఆదాయం రావడానికి చదలవాడ అరవింద బాబు చేసిన కృషి కారణమని టిడిపి నాయకులు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడారు. నాయకులు షేక్ మాబు, కుంపటి రవి, కడియాల తాండవ కృష్ణ, మడక ప్రసాద్, నరసింహ రావు తదితరులు మాట్లాడారు. తిరుణాల నిర్వహణపై వైయస్సార్ సిపి చేసిన ఆరోపణలను ఖండించారు. తిరుణాల నిర్వహణలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ చేసిన కృషి తెలియజేశారు. గత ప్రభుత్వ పాలనలోనే అవినీతి ఎక్కువగా



జరిగిందని విమర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా నియోజకవర్గ ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. జెయింట్ వీల్ కు సంబంధించి జరుగుతున్న ప్రమాదాలను గుర్తించి తాత్కాలికంగా నిలిపివేయటం తిరణాలలో జరిగిందన్నారు. అవినీతి, అభివృద్ధి పై తెలుగుదేశం పార్టీ బహిరంగ చర్చకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది అన్నారు. లక్షల సంఖ్యలో వచ్చిన భక్తులు, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులను గత 10 రోజులుగా ఎమ్మెల్యే ఆదేశాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది అంటే గత ఏడాది కంటే భక్తుల సంఖ్య ఎక్కువగా రావడం కారణం అన్నారు. అదేవిధంగా కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైయస్సార్సీపి తమ నాయకుడు, శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధికి సహకరించాలని వారు సూచించారు.

## పల్నాడు జిల్లా క్రైస్తవ నాయకుల సమావేశం

నకరికల్లు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ నాయకుడు ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి పల్నాడు జిల్లాలో గురువారం పర్యటించారు. పట్నంలోని బెర్షెబా ప్రార్ధనా మందిరం లో పల్నాడు జిల్లాలోని అన్ని మండలాల పాస్టర్ ఫెలోషిప్ నాయకులతో వారు మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 60 మంది క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జోసెఫ్ వారి సమస్యలు విని, చాలా వాటికి పరిష్కార మార్గాలు సూచించారు, మిగిలిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు, క్రైస్తవ నాయకులందరూ మతసామరస్యముతో మెలగాలన్నారు. స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ సాధనలో భాగస్వామ్యంలో అవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సెయింట్ మేరీ రీహబిలిటేషన్ యూనివర్సిటీ, హైదరాబాద్ సెయింట్ మేరీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఫర్ ఉమెన్ అధినేత రెవరెండ్ కె వి కె రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. కోఆర్డినేట్ చేసిన పాస్టర్ అమృతపూడి



హైడ్రాజు , పాస్టర్ పి ఇజ్రాయిల్ , సీనియర్ పాస్టర్ డాక్టర్ పి సుబ్బారావు , చర్చినిచ్చిన పాస్టర్ వై బాలరాజు , నిర్వాహకులు జోసెఫ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రొఫెసర్ జోసెఫ్ తెలియజేశారు. ప్రొఫెసర్ జోసెఫ్ రాష్ట్ర క్రైస్తవ సమాజానికి చేస్తున్న సేవలను అభినందించి శాలువాతో సత్కరించారు.

## వెల్దుర్తిలో అభివృద్ధి పనుల జోరు: టీడీపీ నేత జూలకంటి చిరంజీవిరెడ్డి

వెల్దుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: గత రెండు దశాబ్దాలుగా కుంటుపడిన వెల్దుర్తి మండల అభివృద్ధి, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో పరుగులు పెడుతోందని టీడీపీ సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం వెల్దుర్తి చెంచుకాలనీలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ, అభివృద్ధిని గీటురాయిగా తీసుకుని ఎమ్మెల్యే శ్రమిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## వెల్దుర్తికి 12 స్వచ్ఛాంధ్ర రిక్షా బండ్లు: ఎంపీడీఓ

వెల్దుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మండలంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్వచ్ఛాంధ్ర పథకం కింద వెల్దుర్తి మండలానికి 12 కొత్త రిక్షాబండ్లు మంజూరైనట్లు ఎంపీడీఓ రాగం సాంబశివరావు తెలిపారు. గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ఈ బండ్లు దోహదపడతాయన్నారు. ఈ రిక్షాల ద్వారా పంచాయతీ కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించే అవకాశం ఉంటుందన్నారు. వచ్చిన రిక్షా బండ్లను అవసరమైన పంచాయతీలకు త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మండలాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని, రోడ్లపై చెత్త వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఏ సంజీవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాదరావు, ఏఓ ప్రసాద్, పీఎస్ సెక్రటరీ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 21న స్వచ్ఛరథం విజయవంతం చేయండి: ఎంపీడీఓ



కారంపూడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 21న వినుకొండలో జరిగే స్వచ్ఛరథం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. ప్రతి గ్రామంలో చెత్తాచెదారాన్ని వేయకూడదని, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారంగా సీఎం వినుకొండకు వస్తున్నట్లు తయన తెలిపారు. ప్రతి గ్రామం పచ్చదనంతో నిండాలని ఆయన కోరారు.

## ఎన్ఎస్పీ కాలనీలో ఇంటి పన్నులు, విద్యుత్తు బకాయిలు చెల్లించాలి

కారంపూడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని ఎన్ఎస్పీ కాలనీలో సుమారు అయిదు సంవత్సరాలపాటు నివాసముంటున్న గృహ వినియోగదారులు ఇంటి పన్నులు, విద్యుత్తు బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు జలవనరుల శాఖ డీఈ రాజన్ గురువారం తెలిపారు. కాలనీలో ఇప్పటి వరకు 42 క్వార్టర్స్‌లు వినియోగంలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంటి పన్నులు విద్యుత్తు బకాయిలు చెల్లించేవరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు.



## జాతీయ రహదారిపై కారు బోల్తా

### ..రెండు వాహనాలు ధ్వంసం

యడ్లపాడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మండలపరిధిలోని యడ్లపాడు జాతీయ రహదారి పై గురువారం ఉదయం రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసుకున్నది. అయితే ప్రమాదంలో ప్రాణనష్టం లేకపోవడం,చిన్న,చిన్న గాయాలతో బయట పడడం తో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.





స్థానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం చిలకలూరిపేట నుండి గుంటూరు వైపు బైక్ పై వెళుతున్న కొండ్రుపాడు కు చెందిన బాలరాజు(24) కాలకృత్యాలు తీర్చుకొనేందుకు యడ్లపాడు సమీపంలోని జాతీయరహదారి పై రోడ్ ప్రక్కగా బైక్ ఆపగా వెనుకనే ప్రయాణిస్తున్న కారు, ఆ వెనుక వస్తున్న ఆటో ఒకదానికొకటి వరుసగా డీ కొట్టడంతో బైక్ వెనుక భాగం ,ఆటో ముందు భాగం ధ్వంసం అయ్యాయి. బైక్ ను ఢీ కొట్టిన కారు వాగు లో పల్టీ కొట్టడంతో కారు లో ప్రయాణిస్తున్న తెనాలి కి చెందిన గనిపిశెట్టి నాగేశ్వరరావు, ఆటో డ్రైవర్ ఆరుమళ్ళ రాంబాబు, బైక్ పై ప్రయాణిస్తున్న బాలరాజు కు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రేట్ సపరేటు...సిగరెట్ ధరల మోత! సామాన్యుడికి వాత...!

యడ్లపాడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : చిలకలూరిపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో చిలకలూరిపేట పట్టణంలో గత కొద్దిరోజులుగా సిగరెట్ల విక్రయాల్లో భారీఅక్రమాలుచోటుచేసుకుంటున్నాయి. కొత్త బడ్జెట్ లేదా కంపెనీ ధరల మార్పుల సాకుతో డిస్ట్రిబ్యూటర్లు, హోల్‌సేలర్లు కుమ్మక్కై సామాన్య వినియోగదారుడి జేబుకు చిల్లు పెడుతున్నారు. వాస్తవానికి ధరల పెరుగుదల అమలులోకి రాకముందే, కృత్రిమ కొరత సృష్టించి కోట్లు గడిస్తున్న వైనంపై ధూమపాన ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ..అంచెలంచెలుగా అక్రమ లాభాల వేట : సాధారణంగా ఏదైనా వస్తువుపై గరిష్ట విక్రయ ధర (ఎమ్ఆర్‌పి) నిర్ణయించిన తర్వాతే ఆ ధరలకు అమ్మాలి. కానీ ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. మార్చిలో ధరలు పెరుగుతాయనే ముందస్తు సమాచారంతో, పాత స్టాక్‌ను దాచిపెట్టి, ఒక్కో ప్యాకెట్‌పై ఏకంగా 30నుండి70 అదనపు ధరకుఅమ్ముతున్నారు. డిస్ట్రిబ్యూటర్ల నుంచి అదనపు ధరకు కొంటున్నామనే నెపంతో వీరు మరో 20 పెంచుతున్నారు. చివరకు దుకాణదారుల వద్దకు వచ్చేసరికి వారు కూడా తమ లాభం కోసం మరో 15 కలుపుతున్నారు. ఫలితంగా ఒక సామాన్య వినియోగదారుడు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే దాదాపు 80నుండి90 వరకు అదనంగా చెల్లించాల్సి వస్తోంది.

**... అధికారుల మౌనం.. ప్రైవేటు వ్యక్తుల రాజ్యం**

అన్ని గ్రామాలలో బహిరంగంగానే ఇంత పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్నా, విజిలెన్స్ అధికారులు లేదా సంబంధిత శాఖ అయిన లీగల్ మెట్రాలజీ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. కృత్రిమ కొరతను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే



విమర్శలు వినిపిస్తున్నాయి.చర్యల భయం లేదునిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన జరిమానాలు లేదా లైసెన్సుల రద్దు వంటి చర్యలు లేకపోవడంతో వ్యాపారులు యథేచ్ఛగా దోచుకుంటున్నారు. ప్రైవేటు వ్యాపారులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.వ్యాపార లాభాల కోసం సామాన్యులను బలిపశువులను చేయడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సిగరెట్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమంగా రేట్లు పెంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం సిగరెట్లపై సుంకాలు పెంచడం తో పెరిగిన ధరలు ఇంకా అందుబాటులోకి రాకపోవడం, ధూమపానప్రియుల బలహీనతల ను అడ్డం పెట్టుకొని జరుగుతున్న ఈ అరాచకాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు

## డాక్యుమెంటు పోయినది

పెదకూరపాడు గ్రామానికి చెందిన చెంబేటి వెంకటేశ్వర్లు, తండ్రి కోటేశ్వరరావుకు చెందిన వాల్యూమ్ నెం.226 , పేజీ నెం.393, దస్తావేజు నెం.1677/1999 కు సంబంధించిన డాక్యుమెంటు గుంటూరు నుంచి పెదకూరపాడు బస్సులో వస్తుండగా పోయినది. దొరికనవారు 9133926251 ఈ నెంబరులో సంప్రదించగలరు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రమైన నెల

### లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: క్రైస్తవులకు లెంట్, ముస్లిం సోదరీ సోదరీమణుల పవిత్ర రంజాన్ మాసాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రమైన నెలని ఇరువురికి ప్రత్యేక శుభాకాంక్షలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఉపవాసం, ప్రార్థన, ఆత్మీయ పరిశీలనకు అంకితమైన ఈ పవిత్ర కాలం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. 1993 సంవత్సరంలో లెంట్, రంజాన్ ఒకేసారి వచ్చిందని 33 సంవత్సరాల తర్వాత మరళా ఇలా ఆవిష్కృతమైందని చెప్పారు. ఇది ఇరువురు మధ్య సోదర భావం, సామరస్యలకు చిహ్నంతో పాటు పరస్పర ప్రేమ, కరుణ మానవ విలువలు పెంపొందించేందుకు మరింతగా దోహదపడతాయని పేర్కొన్నారు. ఇరువురికి మరొక్కమారు ప్రత్యేక శుభాకాంక్షలు ఆయన తెలిపారు.



## నూతనవధూవరులకు 'కన్నా' ఆశీర్వాదం



సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: నూతన వధూవరులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆశీర్వదించారు. నాగన్న కుంట నందు వల్లెం వారి నిశ్చితార్థ వేడుకకు హాజరై.నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యాక్రమంలో వివిధ హోదాలో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ 396వ జయంతి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: భారతదేశంలోమొదటిసారిగా మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాటయోధుడు: చత్రపతి శివాజీ మహారాజ్ . సత్తెనపల్లి పట్టణంలోని మహారాష్ట్ర వీధిలో బీసీ సంఘ నాయకులు పులహరి బానోజి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ తన పరిపాలనలో ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చానన్నారు. చత్రపతి శివాజీ గెరిల్లా యుద్ధ తంత్రాన్ని పాటించి తన చిన్న సైన్యంతో పెద్ద శత్రువులను గడగడలాడించిన పోరాట యోధుడు అని కొనియాడారు. పోరాట యోధుడిగా, ప్రజా రక్షకుడిగా భారతదేశ చరిత్రలో చత్రపతి శివాజీ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి హరేకృష్ణ, చింకా అంకమ్మరావు, గుంటూరు గోవింద్, కుమ్మరి దస్తగిరి, వీరాటం సైదారావు, షేక్ చిన్న షరీఫ్, పిక్కిలి శివ, మంగళపూరి నాగేశ్వరావు, పల్లపు అంకమ్మ రావు తదితరులు పాల్గొన్నారు



## బిసిలపై దాడులను ఖండించాలి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: గురజాల మండలం చర్లగడిపాడు గ్రామానికి చెందిన ఇద్దరు బీసీ పద్మశాలి కుటుంబానికి చెందిన శ్రీనివాస్, భావనరుషి లను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఇది చాలా దారుణమైన సంఘటన.ఇది ప్రతి ఒక్క బీసీ సోదరులను కలచి వేసిన సంఘటన. నిన్న సత్తెనపల్లి బీసీ సంఘాల నాయకులు ఆ గ్రామానికి వెళ్లి పరామర్శించి, ధైర్యగా ఉండాలని చెప్పటం జరిగింది. అందరం కలసి కట్టుగా పోరాడుదాం,బీసీల పై దాడులను, హత్యలను ప్రతికటిద్దామని తెలిపారు.



## మాజీ సిఎం జగన్‌ను కలిసిన పార్టీనేతలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సత్తెనపల్లి రూరల్ మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కళ్ళం గంగాధర్ రెడ్డి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్



గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి .సత్తెనపల్లి రూరల్ మండలం కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు . రాష్ట్ర వ్యవసాయ శాఖ మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, కళ్ళం గంగాధర్ రెడ్డి తదితరులున్నారు.

## ఇంటి పన్నులు వెంటనే చెల్లించాలి: కమిషనర్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: సత్తెనపల్లి మునిసిపాలిటీ అధికారుల పట్టణంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం, మరియు గత సంవత్సరాల బకాయిలకు సంబంధిత ఇంటిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు, మంచినీటి వినియోగ చార్జీలు, ఇప్పటికే చెల్లించనివారు వెంటనే చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించబడిన గడువులోపు పన్నులు, మంచి నీటి చార్జీలు తగ్గించకపోతే, సంబంధిత అధికారులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని నేతలు తెలిపారు. కావున సత్తెనపల్లి ప్రజలు తమ బాధ్యతగా వెంటనే పురపాలక సంఘ కార్యాలయం నందు గానీ, లేదా ఆన్‌లైన్ సౌకర్యం ద్వారాగానీ బకాయిలు , ప్రస్తుత సంవత్సరపు .. పన్నులు, ఖాళీస్థలాల పన్ను, మంచినీటి వినియోగ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి వడ్డీ సడలింపులు ఇవ్వబడవని తెలిపారు.

## ఎపిఎన్జీఓ నేతలకు సత్తెనపల్లి యూనిట్ వినతి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: సత్తెనపల్లి తాలూకా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపిఎన్జీఓసన రాష్ట్ర నాయకత్వానికి వినతిపత్రం అందజేశారు. గురువారం విజయవాడలోని



రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణలను కలసిపలు పెండింగ్ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావుతోపాటు తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని ఉద్యోగుల ఇబ్బందులపై చర్చించారు.

## జీడీసీసీ బ్యాంకు చైర్మన్ 'మక్కెన' అధ్యక్షతన సమావేశం

వినుకొండ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు గత 20 రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ (ఏపీసివోబి) అధికారులచే ఆర్థిక సంవత్సరం 2024,25 కు సంబంధించి వార్షిక తనిఖీలలో భాగంగా అధికారులు దృష్టికి వచ్చిన పలు అంశాలపై జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. సీఈవో వి.ఫణికుమార్,జీఎం మాధవి,బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రబీ పంట నమోదు పరిశీలన

పెదకూరపాడు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మండలంలోని తాళ్లూరు గ్రామంలో రబీ 2025 లో సాగుచేసి పంట నమోదు చేయబడిన రైతుల జాబితా క్షేత్రస్థాయిలో బోయపాటి రవిబాబు సహాయ వ్యవసాయ సంచాలకులు సత్తెనపల్లి వారు తనిఖీ చేసి నారు. క్షేత్రస్థాయిలో రబీ లో ఇంకా ఏమైనా పంటలు నమోదు జరగకపోయిన యెడలగ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి 23.02. 2026 లోగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమ పథకాలు కొరకు ప్రతి రైతు కు రైతు విశిష్ట సంఖ్య అవసరం కావున విశిష్ట సంఖ్య నమోదు కొరకు మిగిలి పోయిన రైతులు పట్టాదారు పాస్ బుక్ కాపీ, ఆధార్, ఆధార్ అనుసంధానిత మొబైల్ నంబరు తో రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య, గ్రామ ఉద్యాన సహాయకులు పవన్ కళ్యాణ్ పాలుగోన్నారు.



## గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి

### ఎమ్మెల్యే 'జూలకంటి' తనయుడు గౌతమ్‌రెడ్డి

మాచర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు



గౌతమ్‌రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం స్థానిక 13వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాజ్యమేలిన అరాచకాలకు స్వస్తి పలికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో, ఎమ్మెల్యే సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే దాదాపు 10 కోట్లతో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తున్నామని, రూ.124 కోట్లతో త్వరలో తాగునీటి కోసం కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ ద్వారా ఖర్చు చేయనున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివకేశవుల సేవలో జూలకంటి శోభారాణి



మాచర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: పల్నాటి ప్రజల ఆరాధ్య దైవం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరభద్రుని స్వామివారిని దర్శించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు శోభారాణిని ఘనంగా సన్మానించారు. అనంతరం జమ్మలమడక రోడ్డులో కొలువుదీరిన రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడిగొప్పల అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

మాచర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో కొలువుదీరిన నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన శోభారాణికి వేదపండితులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతించారు. పూజా కార్యక్రమంలో అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణంలో నేడు ఈ-వేస్ట్ సేకరణ

మాచర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మాచర్ల పురపాలక సంఘ పరిధిలో సాసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు గురువారం తెలిపారు. స్వచ్ఛాంధ్ర, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ-వేస్ట్ సేకరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వారు తమ పనికిరాని కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, మొబైల్ ఫోన్లు, బ్యాటరీలు తదితర ఎలక్ట్రిక్ పరికరాలను ఈ-వేస్ట్ కలెక్షన్ వాహనానికి అందజేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించాలి: కమిషనర్ శ్రీనివాసులుకు ముస్లింల వినతి

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లింలు నివసించే ప్రాంతాలు, మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించాలని ముస్లింలు కోరారు. గురువారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసులును వారు కలిసి పలు సౌకర్యాలపై విజ్ఞప్తి చేశారు. పట్టణంలో సుమారు 20 మసీదులు వరకు ఉన్నాయని, ఆయా చోట్ల పారిశుధ్యం, మంచినీరు, తెల్లవారు జామున సహరి సమయం, సాయంత్రం ఇఫ్తార్ సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర మైనార్టీ విభాగ ఉపాధ్యక్షుడు షేక్ బాబావలి, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలి, జనసేన జిల్లా నేత దూదేకుల ఖాసీం సైదా, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ ఆఫీసాబ్, పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ ముజిబ్, సీనియర్ నేత షేక్ ఫరీద్ మేస్త్రి, టీడీపీ నేత మస్తాన్‌వలి, వాచర్ బుడే, మార్కెట్‌యార్డు డైరెక్టర్ షేక్ షబ్బీర్, వార్డు ఇన్‌చార్జిలు కారు సైదా, సయ్యద్ ఇర్షాద్, షేక్ జమాల్, డాక్టర్ వలి, పఠాన్ ఖాసింసా, బొట్టు బాషా, షేక్ రఫీ, సయ్యద్ మాబు, గోల్డ్ సైదా, జనసేన నేత సలీం, షేక్ మదీనా తదితరులు ఉన్నారు.



## అల్లాహ్‌తో దువా చేద్దాం: అంజుమన్ కమిటి అధ్యక్షుడు ఉస్మాన్ మేస్త్రి

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ప్రతి ఒక్కరం అల్లాహ్‌తో దువా చేద్దాం అని అంజుమన్ కమిటి అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ మేస్త్రి అన్నారు. గురువారం పట్టణంలోని మర్కస్ మసీద్ వద్ద నమాజు తరువాత ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ



సహనం, దానం, ప్రేమ, సోదరబావం నేర్పే పవిత్ర కాలం రంజాన్ అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఉపవాసం ఉండి ఐదు పూటలా నమాజు, ప్రతి రాత్రి తరావీహ్ నమాజు, దువాలతో మన హృదయాలఉు పవిత్రంగా మారాలని, అల్లాహ కరుణ కటాక్షాలు ప్రతి ఇంటిని ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యాలతో నింపాలని అల్లాహ్‌ను వేడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్ ఆఫీసాబ్, ఎండి గఫార్, జానీ, ఖాసీం సైదా, గౌస్‌బాబు, షేక్ మస్తాన్, జుబేర్, షేక్ బాబు, అజీమ్, చాంద్‌బాషా, దనీఫ్, యూసఫ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం వర్సిటీలో మెటీరియల్స్ జీనోమ్ పై అంతర్జాతీయ సదస్సు

## దేశ విదేశాల నుంచి హాజరైన పేరున్న శాస్త్రవేత్తలు

**మంగళగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయంలో గురువారం నుంచి మెటీరియల్స్ జీనోమ్ పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి వందమందికి పైగా పేరున్న శాస్త్రవేత్తలు హాజరయ్యారు.




ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఫిజిక్స్ విభాగం ఈ సదస్సును ఏర్పాటు చేసింది. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ థాపాలు సదస్సు నిర్వహణను పర్యవేక్షించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన మెటీరియల్స్ జీనోమ్ సదస్సు సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగించింది. యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ థాపా మాట్లాడుతూ, 2020 నుంచి రెండేళ్ల కోసారి ఎస్ఆర్ఎం వర్సిటీలో మెటీరియల్స్ జీనోమ్ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. కృత్రిమ మేథ, మెషీన్ లెర్నింగ్ ద్వారా కంప్యూటేషనల్ మెటీరియల్స్ పరిశోధనలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా సదస్సులు నిర్వహిస్తున్నానన్నారు. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఎమర్జింగ్ టెక్నాలజీ, క్వాంటమ్, ఏఐ టెక్నాలజీల అభివృద్ధి, విద్యార్థుల అవగాహనపై దృష్టి సారిస్తున్నానన్నారు. కోల్ కతా నుంచి విచ్చేసిన ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆచార్య జీపీ దాస్, బెంగళూరు ఐఐఎస్సీ శాస్త్రవేత్త మరియు సీఎస్ఐఆర్ భట్నాగర్ అవార్డు గ్రహీత ఆచార్య డిడి శర్మ, ప్రొఫెసర్ స్టెఫాన్ సాన్విభోఖి (ఐర్లాండ్)లు హాజరై వేదికపై నుంచి పరిశోధనలకు చెందిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మెటీరియల్స్ జీనోమ్ సదస్సు వివరాలను వెల్లడించే ప్రత్యేక సంచికను వక్తలు ఆవిష్కరించారు. కృత్రిమ మేధ ఆధారిత అయస్కాంత పదార్థాల ఆవిష్కరణ, కంప్యూటేషనల్ మెటీరియల్ సైన్స్ లో పురోగతి, శక్తి అనువర్తనాలు వంటి కీలక అంశాలపై పలువురు శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. జపాన్, రష్యా స్పెయిన్, డెన్మార్క్, సింగపూర్, యూకే, యూఎస్ఏ తదితర 13 దేశాల నుంచి వర్ధమాన



పరిశోధకులు, శాస్త్రవేత్తలు సదస్సుకు హాజరయ్యారు. అనుసంధాన్ నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ వంటి సంస్థలు, ఏజెన్సీలు సదస్సు నిర్వహణకు సహకారం అందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన డాక్టర్ మహేష్ రవ్వా, డాక్టర్ అనిత హల్ ధర్ లు సదస్సుకు కో కన్వీనర్లుగా వ్యవహరించారు.

# పట్టణంలో మున్సిపల్ చైర్మన్,కమిషనర్ విస్తృత పర్యటన

**తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 19,(ప్రభాతవార్త):** పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో గురువారం మున్సిపల్ చైర్మన్ తాడి బోయిన రాధిక,కమిషనర్ రామ అప్పలనాయుడు విస్తృతంగా పర్యటించారు. ప్రధానంగా ప్రజల సమస్యలను తెలుసుకొని వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఐతానగర్ రెండవ వార్డులోని గోలీడొంక ప్రాంతంలోనూ, బాలాజీరావు పేట శివారు 32 వ వార్డు ఎడ్ల లింగయ్య కాలనీ లోను మరియు 33 వ వార్డు బాలాజీరావు పేటలను విస్తృతంగా పర్యటించి,తమ దృష్టికి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా చేసే ప్రయత్నంలో భాగంగా ఈ పర్యటన అని విధిమున్న పురపాలక సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ,పలు అభివృద్ధి



కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్, ఇతర పురపాలకసంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ ప్రమాదకరమైన అంటు వ్యాధి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** టిబి అనేది ఒక ప్రమాదకరమైన ఊపిరితిత్తుల వ్యాధి అని, దీని కారణంగా ప్రతి సంవత్సరం వేలాది మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయసుశీల అన్నారు. ప్రపంచ



క్షయ వ్యాధి దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని గారపాడు, కుర్నూతుల గ్రామాలలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ విజయ సుశీల, ఆరోగ్య పర్యవేక్షకులు మద్రిపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం ప్రపంచ టీబీ దినోత్సవం జరుపుకుంటారని చెప్పారు. క్షయ అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే ఒక తీవ్రమైన అంటువ్యాధి అన్నారు ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని, ఈ వ్యాధిని సకాలంలో గుర్తించకపోతే ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుందని తెలియజేశారు. దీని కారణంగా ప్రతీ ఏడాది లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకే ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ప్రపంచ టీబీ దినోత్సవ కార్యక్రమాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. రెండు వారాల కంటే ఎక్కువ కాలం నిరంతర దగ్గు ఉండడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, ఖఫంలో రక్తం పడటం, రాత్రిపూట చెమటలు పట్టడం, అధిక జ్వరం ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పిల్లలను టీబీ నుండి రక్షించడానికి చిన్నవయసులోనే బిసిజి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. టీబీ అనేది ఒక అంటు రోగం కనుక,ఇది సోకిన వ్యక్తుల నుండి దూరంగా ఉండాలని, రోగికి దగ్గరగా ఉండడం ద్వారా వారిలోని బ్యాక్టీరియా గాలి ద్వారా ఇతరులకు సోకే ప్రమాదం ఉంటుందని వివరించారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి కూడా టీబీ త్వరగా సోకే ప్రమాదం ఉందని, అందువల్ల పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ముఖ్యమన్నారు. డాక్టర్ రాబర్ట్ కోచ్ టీబీ కారణమయ్యే మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ బ్యాక్టీరియాను 1882 మార్చి 24న కనుగొన్నారని, ఈ ఆవిష్కరణ టీబీ చికిత్సకు ఒక మార్గాన్ని చూపించిందని చెప్పారు. టిబి వ్యాధి చికిత్స పొందుతున్న రోగులకు ప్రతినెల రూ.1000లు డిబిటి ద్వారా రోగి బ్యాంకు ఎకౌంట్లో నేరుగా జమ చేస్తారని తెలిపారు. అనంతరం టీబీ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కె.రాంబాబు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగుల సౌకర్యార్థం ఆసుపత్రికు సామాగ్రి అందజేత

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల




సౌకర్యార్థం కొంత సామాగ్రిని గురువారం అందజేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ శివాని, డాక్టర్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంక్ అధికారులు సుమారు రూ.రెండు లక్షలు ఖరీదు చేసే ఆటో క్లైవ్, ఈసీజీ మిషన్, ఐదు నెబ్యులైజర్స్, ఐరన్ బెంచ్, కంప్యూటర్ అందించినట్లు తెలిపారు. వైద్య పరికరాలు అందజేసిన ఎస్బిఐ బ్యాంకు అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. ఎస్బిఐ బ్యాంకు అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు ఎక్కువ శాతం పేదవారు వైద్యం కోసం వస్తుంటారని వారి సౌకర్యార్థం ఈ పరికరాలను స్థానిక వైద్యశాలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పరికరాలను స్థానిక వైద్యులు సక్రమంగా వినియోగించాలని, రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఎస్కె గౌస్ బాషా, అవేర్ గ్రూప్ కోఆర్డినేటర్ కంకిపాటి కృష్ణ పడాల్, స్థానిక వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నా

# బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలుతప్పవు

## హిజ్రాలకు త్రీ టౌన్ పోలీసుల హెచ్చరిక

**తెనాలి టౌన్ ఫిబ్రవరి19(ప్రభాతవార్త):** ఇటీవల కాలంలో హిజ్రాలపై పెద్దఎత్తున ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో, త్రీ టౌన్ పరిధిలోని హిజ్రాలకు గురువారం త్రీటౌన్ సిఐ ఎస్. సాంబశివరావు హెచ్చరించారు. హిజ్రాలను త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి, రోడ్లపై వెళ్లే ప్రజలను వ్యాపారులను ఇబ్బందులు పెట్టవద్దని, బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత కొంతకాలంగా తెనాలి పట్టణానికి నలుదిక్కులా, శివారు ప్రాంతాల్లో కొంత మంది హిజ్రాలు అటుగా ప్రయాణించే వాహనదారులను, ప్రజలను ఆపి బల వంతపు వసూళ్లకు పాల్పడటం, అంతే కాకుండా ప్రతి శుక్రవారం దుకాణాల యందు బలవంతపు వసూళ్లకు పాల్పడడమే కాకుండా, ఇవ్వని వారిని అసభ్యంగా దూషిస్తూ, తమ వికృతచేష్టలతో, వారికి



ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వైనం ప్రజలందరికీ తెలిసిందే. ఈ పరిస్థితిని గమనించిన త్రీటౌన్ సిఐ ఎస్. సాంబశివరావు ప్రత్యేకంగా హిజ్రాలకు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ,హిజ్రాలు కూడా తమ పరిధిలో జాగ్రత్తగా ఉంటామని హామీ ఇచ్చారు.

# స్వర్ణాంధ్ర ఎంఆర్పిఎస్ బలోపేతానికి విస్తృత పర్యటన

**గుంటూరు విద్య ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ పార్టీ బలోపేతం కొరకు విస్తృత పర్యటన జరుపుతున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పర్యటన ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 మంది సభ్యులుగా ఉన్న రాష్ట్ర కమిటీ వారు ఈ పర్యటనలో పాల్గొంటారన్నారు .కమిటీలో ఒకరైన బి రాములన్న మాదిగ ఈ కమిటీకి అధ్యక్షత వహించడం జరుగుతుందన్నారు. పర్యటనకు సంబంధించి పూర్తి సారథ్యం వీరు జరిపిస్తారు అన్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న కమిటీల పనితీరును పరిశీలించి 90 రోజులలో ఒక పూర్తి నివేదికను కమిటీ రాష్ట్ర నాయకత్వానికి అందిస్తుందని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు 20వ తేదీన విజయవాడలో సమావేశం అయి పర్యటన ప్రారంభిస్తారు అన్నారు. 22వ తేదీ అన్నమయ్య జిల్లాలో జరిగే పర్యటనలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ కమిటీ సభ్యులతో కలిసి పర్యటిస్తారు అన్నారు.

# ఛత్రపతి శివాజీ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం

**తెనాలి టౌన్ ఫిబ్రవరి19(ప్రభాతవార్త):** శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఛత్రపతి శివాజీ జీవితాన్ని ఆయన నివాళులర్పిం చారు. దేశం కోసం, ధర్మం



ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి బోయిన గంగా యాదవ్ పిలుపునిచ్చారు. తెనాలి మార్కెట్ సెంటర్ లోని కార్యాలయంలో గురువారం ఛత్రపతి శివాజీ 396 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నవ చైతన్య బిసి సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడిబోయిన గంగా యాదవ్ పాల్గొని కోసం పోరాడిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ఆయన జీవితాన్ని పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎం. భీష్మపాములు, చట్టు శ్రీనివాసరావు, మేడిబోయిన రమణ, తాడిబోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్, నరసరాజు మాలింపాటి నాగార్జునరావు, పి.ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద ప్రత్యేక శానిటేషన్,తాగునీటి సదుపాయాల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టండి : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసం నెల వంక కనిపించడంతో ఆరంభమైన సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులు అందరికీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసం శాంతి, సహనం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించుకునే ఈ పవిత్ర కాలంలో సమాజంలో ఐక్యత మరింత బలపడాలని, తరావీహ్ నమాజ్, ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో నెలంతా సాగాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా మసీదుల పరిసరాల్లో శానిటేషన్ పనులు సమర్థంగా నిర్వహించి పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అదేవిధంగా సెహరి సమయంలో మసీదులకు వెళ్లే ముస్లిం సోదరులకు వీధి కుక్కల బెడద లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మరియు సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి మసీదు వద్ద అదనంగా డస్ట్ బిన్లు



ఏర్పాటు చేసి చెత్త పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రంజాన్ మాసం మొత్తం భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు.

# బ్రాహ్మణుల పేరెత్తే అర్హత వైకాపాకు లేదు

## -బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్



**గుంటూరు విద్య ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** బ్రాహ్మణ వర్గాల సంక్షేమాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులకు వారి పేరెత్తే అర్హత లేదని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వైసీపీ నాయకుడు, దేవాదాయ శాఖ మాజీ ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులకు మేలు జరిగిందనే అంశంపై చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానిదైతే అధికారం చేపట్టిన వెంటనే కార్పొరేషను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత గత వైసీపీ ప్రభుత్వానిది. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, కె. బుచ్చి రాంప్రసాద్ ను, కార్పొరేషన్ డైరెక్టర్లను విమర్శించే స్థాయి వైసిపి నేత, దేవాదాయ శాఖ మాజీ ప్రభుత్వ సలహాదారు అయిన జ్వాలాపురపు శ్రీకాంత్ కు లేదు. 2015 నుండి 2019 వరకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు అమలు చేశామని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి, బ్రాహ్మణులను వైసీపీ పాలకులు మోసం చేశారు. మరల కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, కె. బుచ్చి రాంప్రసాద్ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు తెస్తే చూసి ఓర్వలేని వైసిపి నేత జ్వాలాపురపు శ్రీకాంత్ చైర్మన్ అయిన బుచ్చి రాంప్రసాద్, డైరెక్టర్లు, కూటమి ప్రభుత్వంపై వ్యంగ్యంగా పాలిచ్చే ఆవుని కాదని, తన్నే దున్నపోతును బ్రాహ్మణులు తెచ్చుకున్నారని జ్వాలాపురపు శ్రీకాంత్ మాట్లాడడం చూస్తే రాష్ట్రంలోని బ్రాహ్మణులు నవ్వుకుంటున్నారు అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులను ఆదుకునేందుకు చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్ నేతృత్వంలో కార్పొరేషన్ డైరెక్టర్లు చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, బడ్జెట్లో కేటాయించిన నిధులతో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోనినిరుపేద బ్రాహ్మణులను ఆదుకుంటామని ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డుప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## తాడేపల్లి ట్రాఫిక్ సిఐ కిషోర్ బాబు

**తాడేపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** రోడ్డుప్రమాదాల నివారణకు, వాహనదారుల్లో అవగాహన అవసరమని విజయవాడ ట్రాఫిక్ సిఐ కిషోర్బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్థానిక కెఎల్ యూనివర్సిటీలో బస్సు డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన



సదస్సుకు డ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా డ్రైవర్ లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నేటి యువత నిర్లక్ష్యపు డ్రైవింగ్తో రోడ్లు రక్తమోడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రతి ఏటా 5లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ మరణాలు ఆగాలంటే ముఖ్యమైన రోడ్డు భద్రతా నియమాలను వాహనదారుల తెలుసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. నిబంధలనకు మించి వేగంతో వాహనాలు నడపకూడదన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ మాట్లాడటం, మేసెజ్ చేయడం వంటివి ప్రమాదకరమని హెచ్చరించారు. ట్రాఫిక్ లైట్లు, సైన్ బోర్డులను గౌరవించి నడుచుకోవా లన్నారు .ప్రమాదం జరిగిన మొదటి గంట చాలా ముఖ్యమైనదన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, ప్రొ విసి డాక్టర్ ఎ.వి.ఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్చార్జీ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.వి.రామ్ప్రసాద్, కెఎల్యు రేడియో ఇన్చార్జీ డాక్టర్ శివకుమార్, విజయవాడ ట్రాఫిక్ ఎస్సై, కానిస్టేబుళ్ళు, కెఎల్ బస్సు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో జడ్పీ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఆగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మరియు సాంసంగ్ వారు నిర్వహించిన జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




వేములూరుపాడు ఫిరంగిపురం మండలంకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఇర్ల జ్యోతిర్మయి, భీమానాథుని అనుశ్రీలు ఉత్తమ ప్రతిభ చూపారు. అప్రిసియేషన్ బహుమతి సాధించారు. వీరికి గైడ్ టీచరుగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ వి యస్ రామాంజనేయులు వ్యవహరించారు. ఈనెల 17, 18 న పూణే లోని చాందీ ఫామ్స్ లో జరిగిన జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లో, ఖరాడ్కర్, ఇంటర్నేషనల్ స్కిల్ టెక్ యూనివర్సిటీ పూణే, రాజేష్ కృష్ణన్ సామ్సంగ్ సెమి కండక్టర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు ధృమేత్ వ్యాస్, లీడ్ సి ఎస్ ఆర్ సాంసంగ్ సెమీ కండక్టర్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ వీరి చేతుల మీదుగా అవార్డు అనుకున్నారు. వీరిని గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డీఈఓ సలీం భాషా , డీఎస్ఓ గౌస్ మీరా , ప్రధానోపాధ్యాయులు ఎల్ సాంబయ్య మరియు గ్రామ పెద్దలు అభినందించారు.

# ఐఈఆర్పి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు తీర్పు ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో భవితా సెంటర్ లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేస్తూ పే స్కేల్స్ అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు కలిసి వినతి పత్రం సమర్పించారు.



రాష్ట్రంలో 1305 మంది స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు భవితా సెంటర్ లో గత 20 సంవత్సరాలనుండి పనిచేస్తున్నారని ఈ ఉపాధ్యాయులను ఇప్పటికే పలు రాష్ట్రాల్లో రెగ్యులర్ చేసి పే స్కేల్స్ అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వివిధ సొసైటీలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు పనిభారం ఎక్కువగా ఉందని, మహిళా ఉపాధ్యాయిని లకు వార్డెన్ పోస్టులనుండి మినహాయింపు ఇవ్వాలని పి ఈ టి ఉపాధ్యాయులను పి. డి ఉపాధ్యాయులు గా ఉపగ్రేడ్ చేయాలని పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందిస్తూ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్తో అనారోగ్య సమస్యలు

**తాడేపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** జంక్ ఫుడ్లో అధికంగా ఉప్పు, కారం, చక్కెర, నూనె ,మైదా, మసాలా వంటి పదార్థాలు ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లు



అవుతుందని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.జోనితిన్ తెలిపారు. ఏఐ మరియు డిఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆత్మకూరులో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం వడ్డెరపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించి నట్లు విభాగాధిపతి డాక్టర్ వివిఎస్వి ప్రభాకర్ తెలిపారు. జంక్ ఫుడ్ వలన చిన్న వయస్సులోనే ఊబకాయం, మధుమేహం, రక్తపోటు గుండె, జీర్ణ, అధిక బరువు, ఫ్యాటీ లివర్, వంటి సమస్యలు వస్తాయని, పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# నేటి నుండి 1వ తరగతిలో చేరేందుకు ఉచిత అడ్మిషన్లు ప్రారంభం

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 202627 విద్యాసంవత్సరానికి గాను ఐదు సంవత్సరములు నిండిన విద్యార్థులు ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరేందుకు ఉచిత అడ్మిషన్లు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జి. సత్యనారాయణ మూర్తి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను పొందడం పేదవాడి హక్కు అని, పేదరికం చదువుకు ఆటంకం కాకూడదనే నిబంధనతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు వార్షికా దాయం రూ. 1.20వేలు ఉండాలని, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో నేటి నుండి 2026 మార్చి 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న అనాథలు, హెచ్ఐవి బాధ్యత పిల్లలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు,



ఆర్థికంగా ఎనుకబడిన మైనార్టీలు, బీసీలు, ఓసీల వర్గాల విద్యార్థులు దీనికి అర్హులు న్నారు. సచివాలయాలు, ఇంటర్నెట్ కేంద్రాలు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీబీఎస్ఈ, ఐసిఎస్ఈ, స్టేట్ సిలబస్ బోధిస్తున్న పాఠశాలల్లో చేరేందుకు మాత్రమే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వారి విద్యార్థుల కోసం సద్వినియోగ పర్చాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నా, సంబంధిత సమాచారం కోసం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రణాళిక

**కొల్లిపర, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2030 సంవత్సరం నాటికల్లా క్షయవ్యాధి నిర్మూలనకు సంబంధించి ప్రణాళికను రూపొందించాయని గుంటూరు జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన కో ఆర్డినేటర్ వి.రాజశేఖర్, హెచ్ఐవి టిబి కోఆర్డినేటర్ కౌశిక్, తెనాలి టిబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్లు చెప్పారు. గురువారం కొల్లిపర 3వ సబ్ సెంటర్లో టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల వయసు దాటిన వారికి, మధుమేహంతో బాధపడుతున్నవారికి, ధూమపానం, మద్యపానం అలవాటు ఉన్న వారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉన్నావారికి, గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు క్షయవ్యాధి స్క్రీనింగ్ చేయడం జరుగుతున్నదని వివరించారు. అందరికీ హ్యాండ్ ఎక్స్రే ద్వారా ఛాతి ఎక్స్రే తీయడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి రోగులకు మేఘనారెడ్డి ఫ్యూచర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో డాక్టర్ నేహారెడ్డి చేతుల మీదుగా పౌష్టికాహారం పంపిణీ చేయించారు. అనంతరం మున్నంగి పిహెచ్సిలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం వేముల లక్ష్మి, వైద్య సిబ్బంది శ్రీనివాసులు, సుమతి, ఆమని, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

**పొన్నూరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజి మహారాజ్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. స్త్రీలను గౌరవించాలని, వారిని ఎక్కడా చులకనగా చూడరాదని చెప్పారన్నారు. శివాజీఅడుగుజాడల్లో నేటి యువత సాగాలని సూచించారు. ప్రాణం పోతున్నా శత్రువు ముందు ఓటమిని అంగీకరించని మహాయోధుడు శివాజీ అని కొనియాడారు. తొలుత ఛత్రపతి శివాజిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చిలకపాటి సింహాద్రి, స్కూల్ యాజమాన్యం రవి, ఫణి, ఫణిచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ చీఫ్ షర్మిల తెనాలి సభను జయప్రదం చేయండి

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్

పొన్నూరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: ఉపాధిహామి పథకం పరిరక్షణ యంత్రలో భాగంగా ఈ నెల 20వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెనాలి పర్యటనకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ చెప్పారు. స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని పేరు మార్చడంతోపాటు పథకానికి ఉన్నటువంటి విశిష్టతను కూడా పూర్తి మార్చేసిందన్నారు. కేంద్ర ప్రభుత వ్ం యొక్క అనాలోచిత, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తెనాలి మునిసిపల్ మార్కెట్ సెంటర్‌లో జరిగే పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సజ్జాకృష్ణబాబు తదితరులున్నారు.



# గుండా సురేంద్ర నియామకం పట్ల హర్షం వ్యక్తం

పొన్నూరు, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: రాష్ట్ర గిరిజన విభాగం(మైదాన ప్రాంతం) అధ్యక్షుడిగా గుండా సురేంద్ర నియమకం పట్ల వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ఎందేటి వెంకట సుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతం విభాగం అధ్యక్షుడిగా సురేంద్రను నియమించడం సరైన విధానమేనన్నారు. సురే ంద్రకు సామాజిక వర్గాల చైతన్యం, వారి సమస్యల పట్ల అవగాహన ఉండడంతో పార్టీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తసుకెళ్లడంతోపాటు పార్టీ బలోపేతానికి సురేంద్ర శక్తివంచన లేకుండా కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా సురేంద్రకు అభినందనలు తెలిపారు వెంకటసుబ్బయ్య.



# న్యాయప్రక్రియను అనుసరించి మాత్రమే మరణశిక్ష అమలుపరచాలి

**పెనమలూరు ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** జస్టిస్‌లావు వెంకటేశ్వర్లు ఎనిమిదవ ఎండోమెంట్ లెక్చర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు చేత ఎస్‌విడి సిద్దార్థ లా కళాశాలలో గురువారం భారతదేశ నేరన్యాయవ్యవస్థలో మరణశిక్ష ఒక సంక్లిష్టమైన రాజ్యాంగబద్ధ చర్చనీయంశం అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును లావు నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి



ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనూప్ సురేంద్రనాథ్ విచ్చేసి న్యాయవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.మరణశిక్షను ఏయే సమయాల్లో అమలు పరచాలో,శిక్ష విధించినపుడు తలెత్తే సమస్యలు,శిక్షపడినఖైదు అనారోగ్యంతో ఉంటే జైలు అధికారి రిపోర్టును ఆ నియమ నిబంధనలు ఎలా అనుసరించాలో కూలంకుషంగా వివరించారు. భారతదేశంలో ఉరిశిక్ష అనేది సుమారుగా 150మంది నేరాలకు వేయబడుతుందని తెలిపారు.న్యాయప్రక్రియను అనుసరించి మాత్రమే జీవితస్వేచ్ఛని హరించరాదని సూచించారు.దిగువకోర్టులు ఖరారు చేసిన దాదాపు 90%పైన ఉరిశిక్షలను అత్యున్నత నాయస్థానాలు జీవితశిక్షగా మార్చి విధించడం జరగుతుందన్నారు.భారతదేశంతో కలిపి కేవలం 50దేశాలలో మాత్రమే ఉరిశిక్ష అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ సమావేశానికి సిద్దార్థ అకాడమీ సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు, కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.దివాకర్‌బాబు,బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ.కె.భాష,న్యాయవాదులు,అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## అల్పాతక్కువ కార్బన్ ఫుట్‌ప్రింట్‌తో రుసల్ వృత్తాకార అల్యూమినియం ఉత్పత్తి

**విజయవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రీసైకిల్ చేయబడిన కంటెంట్‌తో అల్యూమినియం ఉత్పత్తులను విజయవంతంగా ఉత్పత్తి చేస్తోందని టన్ను అల్యూమినియంకు 3 టన్నులకంటే తక్కువ పూర్తిస్కోప్ కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను కొనసాగిస్తోందని రుసల్ ప్రాంతీయ అమ్మకాల అధిపతి రోమన్ బోరిసోవ్ తెలిపారు. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యల్పమైనదని, అల్పాతక్కువకార్బన్ అల్యూమినియం మిశ్రమం నుండి తయారు చేయబడిన అల్యూమినియం రోలింగ్ స్లాబ్‌ల ఉత్పత్తి ఇప్పుడు తక్కువ కార్బన్ పానీయాల డబ్బాల తయారీకి సరఫరా చేయబడుతోందన్నారు.

## మార్వెల్ స్పెషల్ ఎడిషన్ ప్యాక్‌లు ఆవిష్కరించిన బ్రిటానియా జిమ్ జామ్

**విజయవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** నిజ జీవితంలోని పాత్రల నుండి ప్రేరణ పొందిన డిజైన్లతో మార్వెల్‌బ్యాక్ గ్రౌండ్ స్పెషల్ ఎడిషన్ ప్యాక్‌లను ప్రారంభించినట్లు అని బ్రిటానియా మార్కెటింగ్ హెడ్ సిద్ధార్థ్ గుప్తాతెలిపారు. బ్రిటానియా జిమ్ జామ్ మరియు బ్రిటానియా జిమ్ జామ్ పాప్స్ ఉత్పత్తులతో ప్రారంభించబడుతున్న ఈ కొత్త రేంజ్ లో అభిమానులకు ఇష్టమైన కెప్టెన్ అమెరికా, థోర్, ఐరన్ మ్యాన్, డెడ్‌పూల్ మరియు వోల్వరైన్ ఉంటాయి.

# వైసీపీ నేత యోహానుకు ఘన నివాళులు

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట క్రిస్టియన్‌పాలెంలో గురువారం నాడు వైసీపీ నేత తెళ్ళ యోహానుకు పలువురు వైసీపీ నేతలు ఘన నివాళులర్పించారు. యోహాను చిత్రపటానికి మాజీ సొసైటీ అధ్యక్షులు వైసీపీ నాయకులు కత్తినేని చెంచురామిరెడ్డి, వైసీపీ నేత కత్తినేని శ్రీనివాస్‌రెడ్డి, సంతనూతలపాడు మండల వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు తెళ్ళ అనిల్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నగరంలో సేకరించే వ్యర్థాల పునర్వినియోగం దిశగా కార్పొరేషన్ అడుగులు

**పారిశుద్ధ్య మెరుగుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి అవసరం.. నగర కమిషనర్ కే. మయూర్ అశోక్**

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 19,(ప్రభాతవార్త) :** గుంటూరు కార్పొరేషన్ పరిధిలో సేకరించే వ్యర్థాల పునర్వినియోగం దిశగా కార్పొరేషన్ అడుగులు వేస్తుందని, తద్వారా గుంటూరు నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ తెలిపారు. గుంటూరు నగరంలో పారిశుద్ధ్య మెరుగుకు అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. అందులో భాగంగా తడి వ్యర్థాలతో విండ్రో కంపోస్ట్ యూనిట్, నిర్మాణ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ కోసం సి అండ్ డి వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్, వ్యర్థాల నుంచి ఇంధనాన్ని తయారు చేసే బయోగ్యాస్ ప్లాంట్ ను శాశ్విత ప్రతిపదికగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ మయూర్ వెల్లడించారు. కమిషనర్ గురువారం నాయుడు పేటలోని జిందాల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పరిసరాలను ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. నాయుడుపేటలో ప్లాంట్ల నిర్మాణానికి గుర్తించిన ప్రాంతాలను తక్షణమే సిద్ధం చేయాలని, ఇంజనీరింగ్ అధికారులను, ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన సమగ్రమైన మ్యాపును తయారు చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా ఆధునిక పద్ధతులలో వ్యర్థాల నిర్వహణ జరగాలని, ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తే నగర పారిశుధ్యంలో మంచి మార్పులు వస్తాయని కమిషనర్ వివరించారు. ఈ పర్యటనలో సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఈ ఈ విష్ణు, డిసిపి సూరజ్ కుమార్, డి ఈ సతీష్ కుమార్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, జి ఎం సి టౌన్ 1 సర్వేయర్ సుభాని తదితరులు పాల్గొన్నారు...

**ఈ వర్గాల సేకరణకు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ :**



కమిషనర్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు వారి వారి ఇళ్లల్లో పేరుకుపోయిన ఈ వ్యర్థాలను బాధ్యతగా విడివిడిగా అందించాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ కోరారు. ఈ వ్యర్థాల సేకరణకు సంబంధించి శుక్రవారం ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ వర్గాలను చెత్తతో కలిపి ఇవ్వడం వల్ల భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని, భూగర్భ జలాలు కలుషితమవుతాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా, పర్యావరణ రహితంగా కార్పొరేషన్ తరపున ప్రత్యేకంగా చర్యలు చేపట్టిందని కమిషనర్ వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం ఈ వ్యర్థాల సేకరణకు అన్ని వార్డులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న పనికిరాని సెల్ ఫోన్లు, బ్యాటరీలు, చార్జర్లు, కంప్యూటర్ పరికరాల భాగాలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు ఆ కౌంటర్లలో అప్పగించాలని,



అదేవిధంగా తిధులు టీవీలు వంటి వాటిని జి ఎం సి లోని కాల్ సెంటర్లు 0863 2345103, లేదంటే 9505378036 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇస్తే ఇంటి వద్దకే వచ్చి ఆయా పరికరాలు స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 22న

# గుంటూరు నగరానికి రాక

**- సీఎం పర్యటన ఏర్పాట్లపై కార్పొరేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. నగర కమిషనర్ కే మయూర్ అశోక్**

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 19, (ప్రభాతవార) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 22వ తేదీన సత్య సాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో పోస్టల్ డిపార్ట్మెంట్ కార్యక్రమానికి



హాజరుకానున్నారని నగర కమిషనర్ కే మయూరి అశోక్ వెల్లడించారు. ఆయన గుంటూరు నగరానికి చేరుకొని అక్కడ నుంచి రోడ్డు మార్గంలో కార్యక్రమానికి హాజరుకానున్నారని వివరించారు. సీఎం పర్యటించే మార్గాల రూట్ మ్యాప్ కు సంబంధించి కార్పొరేషన్ పరంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఏటుకూరు రోడ్ లోని జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుంచి సత్య సాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంకు చేరుకుంటారని తెలిపారు. సీఎం పర్యటన మార్గంతో పాటు ఆ ప్రాంగణంలోని సభ ఏర్పాటులో కు సంబంధించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని, రహదారులకు ప్యాచ్ వర్క్ లు



పూర్తిచేయాలని, డివైడర్ల పక్కన మట్టి కుప్పలు లేకుండా తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు పక్కన ఉన్న మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా మొక్కలు లేకపోతే నాటాలని అధికారులకు సూచించారు.

# క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనంలో వరుసగా 7 వ రోజు నిర్వహించబడుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు.అసెంబ్లీ భవనం పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ విధానాలు, వాహనాల తనిఖీలు, సీసీటీవీ పర్యవేక్షణ బీడీ టీమ్ తనిఖీ



లు తదితర అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించే వారికి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు,అధికార అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరాదని ప్రవేశ ద్వారాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఐ.ఎస్. డబ్ల్యూ వారితో సమన్వయ తో డ్యూటీ లు నిర్వహించాలన్నారు.వీవీఐపీ, వీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీ భవనం లోపలికి వెళ్లే ప్రతి ఒక్కరిని జిల్లా భద్రతా విభాగం సిబ్బంది ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అదేవిధంగా మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజీ స్కానర్లతో సమర్థవంతంగా తనిఖీ చేయాలన్నారు. వీవీఐపీ, వీఐపీల రాకపోకల మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులకు దిశానిర్దేశం చేశారు. రూట్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, రూట్ మొబైల్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, బాంబ్ డిస్పోజల్,డాగ్ స్క్వాడ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అనుమతించిన వాహనాలను మాత్రమే నిర్ణీత సమయాల్లో ప్రవేశపెట్టాలని, పార్కింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు ముందస్తుగా తెలియజేసి, సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.సమావేశాల సమయంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా కొనసాగిస్తూ, ఎలాంటి అప్రమత్తత లోపం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా లోటస్ పాయింట్,ఉండవల్లి కేవ్స్ అప్పారావు చెక్ పోస్ట్ వెంకటపాలెం చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నార్త్ డిఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో గట్టిగా నిఘ ఏర్పాటు చేశారు. ప్రతి అనుమానస్పద వ్యక్తులను తనిఖీ చేసి అసెంబ్లీ వైపు శాంతి భద్రతుల సమస్య రాకుండా అప్రమత్తం ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ తిగిజు రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ,ఎస్బి డీఎస్పీ,శ్రీనివాసులు ,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరు మిర్చి యార్డు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

## - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు గుంటూరు మిర్చి యార్డు చైర్మన్‌గా నియమితులైన కుర్రా అప్పారావు మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు,ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్ద మిర్చి యార్డు గుంటూరు అని,ఈ మిర్చి యార్డు రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ మార్కెట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంకు శుక్రవారం రోజున గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నియమితులైన డైరెక్టర్లతో కలిసి మధ్యాహ్నం 3.00 గంటలకు శ్రీనివాసరావుపేటలోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయల్దేరి, చేబ్రోలు హనుమయ్య కంపెనీ గ్రౌండ్స్‌కు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# అంబటి రాంబాబులో ఇంకా మార్పు రాలేదు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఒక వైపు తన వెకిలి ప్రవర్తనకు విసిగిన వారు బుద్ధిచెప్పేందుకు చేసిన ప్రయత్నాల రుచి చూసిన తరువాత కూడా అంబటి లో మార్పు రాలేదనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ వికాస్ విద్యాసంస్థల అధినేత దాసరి రాజా మాస్టారు పేర్కొన్నారు. 18 రోజులు రిమాండ్ ఖైదీగా ఉండి, జైలు నుండి విడుదలైన తరువాత కూడా కుప్పిగంతు లేయడం అపరిపక్వరాజకీయానికి,కేవలం వ్యక్తిగతంగా రాజకీయ ప్రయోజనాల కోసమేననేది వాస్తవం అన్నారు.అంబటి వ్యవహారం జాగ్రత్తగా ఆలోచిస్తే జగన్రెడ్డి పార్టీకి కూడా నష్టం అనేది అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. ఒకవైపు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల వారిని,మరొకవైపు తనసొంతపార్టీ నేతలు ఎవరైతే అంబటి వ్యవహారాన్ని వ్యతిరేకిస్తున్నారో వారినీ టార్గెట్ చేస్తూ, తన తప్పిదాన్ని కాపు కులానికి అంటగట్టేటట్లు అంబటి మాట్లాడుతున్న మాటలు పిచ్చివాని చేతిలోరాళ్ళులా ఉన్నాయనీ తెలిపారు. తన పార్టీలో తన ఉనికినిచాటుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నమే జైలు నుండి విడుదలైన తరువాత అంబటి దిగజారుడు వ్యాఖ్యలకు అర్థంగా భావించాలి తప్ప మరొకటి కాదన్నారు. తిరుపతి లడ్డు విషయాన్ని డైవర్ట్ చేయడానికి అంబటి,జగన్రెడ్డి కలసి సృష్టించిన వివాదమే అంబటి రాదాంతమని ప్రజలకు అర్థమైంది,ఇప్పటికైనా ఒక రాజకీయ నాయకుడిగా, వయస్సు రీత్యా పెద్దవాడిగా, గౌరవ ప్రదమైన రాజకీయలు చేసే సద్బుద్ధి భగవంతుడు ప్రసాదించాలని ప్రజాస్వామ్య విలవలు తెలిసిన వారందరూ కోరుకుంటున్నారనీ దాసరి రాజా మాష్టారు వెల్లడించారు.



# యుపీఎస్ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో సురేష్ బాబు

**సంతనూతలపాడు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాలు మేరకు గురువారం నాడు సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. సర్వే పక్రియను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని ఎంపీడీవో సురేష్‌బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి : మాజీ కేంద్రమంత్రి జెడి శీలం

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):** ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా ఫిబ్రవరి 20వ తేదీ శుక్రవారం తెనాలి పట్టణంలోని మార్కెట్ సెంటర్లో జరిగే భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్.షర్మిల హాజరవుతున్న సందర్భంగా,గుంటూరు జిల్లా,తెనాలి నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతు సోదరులు,ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొని ఈ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ కేంద్రమంత్రి జేడి.శీలం విజ్ఞప్తి చేశారు. గురువారం తెనాలి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యన్నం సుధీర్,తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు తో కలిసి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి,ఆ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న విధానాలను తిప్పికొట్టే ప్రయత్నంలో భాగంగా,పిసిసి అధ్యక్షురాలు వైయస్.షర్మిల, రాష్ట్ర వ్యాప్త పర్యటనలు నిర్వహిస్తూ, గుంటూరు జిల్లాకు సంబంధించి భారీ బహిరంగ సభను శుక్రవారం తెనాలిలో నిర్వహిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు రైతు సోదరులు రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ.శీలం,ప్రత్తిపాడు ఇంచార్జి



కొర్రి వినయ్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షులు యన్నం సుదీర్,పీసీసీ అధికార ప్రతినిధి అంజిబాబు, పీసీసీ అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు, తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్,గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ యన్నంశెట్టి శివరామకృష్ణప్రసాద్, పొన్నూరు మండలం అధ్యక్షులు అందె దిలీప్ పెనుగొండ శివకుమార్,కృష్ణ, శంకర్,జవహార్ బల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డనేటర్ పిల్లి ప్రభాకర్,డి శ్రీనివాసరావు, భీమా రమేష్,యన్. మల్లిఖార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదుని పరిశీలించిన ఏడీఏ బాలాజీ నాయక్

**ముండ్లమూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** ముండ్లమూరు మండలంలోని వేముల, వేములబండ గ్రామాలలో ఈ పంటవేసిన పొలాలను దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ పరిశీలించడం జరిగింది. అనంతరం ఏడీఏ మాట్లాడుతూ ప్రతి రైత రబీ సీజన్ 2025-26 లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలన్నారు. రబీ 2025-26 సీజన్లో సాగు చేసిన ప్రతి పంటలను ఈ పంట నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు ఉన్న రైతులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ పంట రైతు యాప్, రైతు ఐడీ కొరకు రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుమలరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు తిప్పస్వామి, బాజీ పాల్గొన్నారు.

